## క్లుప్తంగా

### నేడు సమావేశం

**భూపాలపల్లి రూరల్:** హైదరాబాద్‌లో నేడు (మంగళవారం) ఎమ్మార్పీఎస్ (టీఎస్) రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మావేశానికి జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగలు హాజరు అవుతున్నారని తెలిపారు. జిల్లాలోని నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు.

### నియామకం



**ములుగు:** జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు పట్టణ అధ్యక్షుడిగా కురాకుల బాలకృష్ణను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య తెలిపారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు అజ్మీర దేవ్‌సింగ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌నాయక్, ఉపాధ్యక్షుడు కుంట ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, లీడర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్, కేశెట్టి సందీప్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలని పేర్కొన్నారు.

### సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

**భూపాలపల్లి రూరల్:** సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో సోమవారం సీఐ నాలుగు సీసీ కెమెరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

### ఆర్థిక సాయం



**మహాముత్తారం:** మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పూన సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను అదే గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి పరామర్శించి రూ.4 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజయ్య, నంది సుధాకర్‌రెడ్డి, శంకర్, రాజూనాయక్ తదితరులు ఉన్నారు.

### అధికారులపై చర్య తీసుకోవాలి

**ఏటూరునాగారం:** చిన్నబోయినపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను అడ్డుకున్న అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని చిన్న బోయినపల్లి, గోగుపల్లి, షాపెల్లి, పెద్ద వెంకటాపురం తదితర గ్రామాల రైతులు, ప్రజలు 163 జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. సోమవారం చిన్నబోయినపల్లి వద్ద ధర్నా చేపట్టగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, రైతు సంఘం నాయకుడు వడ్కాపురం సారయ్య, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి మద్దతు తెలిపి ఫారెస్టు అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని చిన్నబోయినపల్లిలో సబ్ స్టేషన్ నిర్మిస్తుంటే ఈ పనులను అధికారులు అడ్డుకుంటున్నారన్నారు. వెంటనే వారిని సస్పెండ్ చేసి పనులను కొనసాగించే విధంగా చూడాలని కలెక్టర్, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌లను కోరారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ రాజు, ఎస్సై శ్రావణ్ రంగప్రవేశం ఆందోళనను విరమింపజేశారు.

### జోరుగా సాగుతున్న క్రీడలు

**ఏటూరునాగారం:** జిల్లా స్థాయి సీఎం కప్ 2023 క్రీడలు ఏటూరునాగారం క్రీడా మైదానంలో జోరుగా సాగుతున్నాయి. వేసవి కాలం కావడంతో ఎండవేడితో క్రీడాకారులకు ఇబ్బంది అవుతుందని అధికారులు ఉదయం, రాత్రి వేళలలో క్రీడలను నిర్వహించారు. ఫ్లెడ్‌లైట్స్ వెలుతురులో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. సోమవారం రాత్రి క్రీడలను డీపీఓ వెంకయ్య, స్థానిక అధికారులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు సుధాకర్, కనకయ్య, ఆదినారాయణ, భాస్కర్, మల్లయ్య, శ్యామలత, రమేష్, సమ్మయ్య, వేణు, జగదీష్, లక్ష్మీనారాయణ, సతీష్, విజయ, కవిత, రాజ్యలక్ష్మి, సరిత, స్వరూప పాల్గొన్నారు.

### కొప్పుసూరులో వైద్యశిబిరం

**వాజేడు:** మండల పరిధిలోని కొప్పుసూరు గ్రామంలో మండల వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. 32 మంది రోగులను పరీక్షించి మందులను అందించారు. జ్వరాలపై ఇంటింటా సర్వే నిర్వహించి వివరాలను నమోదు చేసుకున్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించారు. తునికాకు సేకరణకు వెళ్లి వచ్చిన కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. సూర్యప్రకాష్, కోటి రెడ్డి, ఏఎన్ఎమ్ చాయాదేవి ఉన్నారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే..

● గండ్ర సత్యనారాయణరావు



టేకుమట్ల: మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

**టేకుమట్ల:** రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, అందుకు నిదర్శనం కర్ణాటక ఫలితాలేనని టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం టేకుమట్లలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అధ్యక్షతన అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలతో రాబోయే రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతు రుణమాఫీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూపంపిణీ, నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలనిచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రతో దేశంలో మార్పు మొదలైందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, యువజన



భూపాలపల్లి రూరల్: పూజలు చేస్తున్న గండ్ర

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి సుదర్శన్ గౌడ్, జిల్లా నాయకులు ఓరుగంటి శేఖర్, మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, గ్రామ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు సంతోషంగా ఉండాలి

**భూపాలపల్లి రూరల్:** మహాలక్ష్మీ, భూలక్ష్మీ అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి మండలంలోని దీక్షకుంట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి సోమవారం సత్యనారాయణరావు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, గ్రామ అధ్యక్షుడు పక్కల లక్ష్మణ్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, తడకల రాజు, అంబాల శ్రీనివాస్, తోట రంజిత్, శరత్, గాదం సతీష్, పైళ్ల చంద్రారెడ్డి, ఉల్లేరావు శ్రావణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**చిట్యాల:** ఆరుగాలం కష్టపడి పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాత మార్కెట్ ఆవరణంలో మార్క్‌ఫెడ్ ద్వారా ఎఫ్‌పీసీ (ఫార్మర్ ప్రొడ్యుసర్ కంపెనీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, డీపీఎం రవి, ఏపీఎం మంజుల, ఏఈఓ సన్నీ, సీసీలు రమాణదేవి, సాంబశివుడు, లలిత, పద్మ స్థానిక సర్పంచ్ పూర్ణచందర్‌రావు, ఎంపీటీసీలు కట్కూరి పద్మనరేందర్, దబ్బెట అనిల్, మండల నాయకులు దావు వీరారెడ్డి, పెరుమాండ్ల రవీందర్‌గౌడ్, చాడ ఆనంద్‌రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కోక్కుల ఉమ, కోశాధికారి నవత, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది రాజు, హమాలీ సంఘం నాయకులు ఆరెపల్లి సమ్మయ్య ఉన్నారు.

### నర్సరీ పరిశీలన



నర్సరీని పరిశీలిస్తున్న హరీశ్

**మల్హర్:** మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో చేపడుతున్న ఉపాధిహామీ పనులు, నర్సరీని ఏపీఓ గిరి హరీష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరంలో రోజు కూలీ రూ.257 ఉండగా ప్రస్తుతం రూ.272కు పెంచడం జరిగిందన్నారు. నిర్ణయించిన కొలతల ప్రకారం పని చేస్తేనే రూ.272 ఖాతాలో పడుతుందని ఆయన పేర్కొన్నారు. కూలీలు జబ్‌కార్డుకు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని తెలిపారు. నర్సరీలోని మొక్కలకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వాటరింగ్ చేయాలని, ఎత్తుగా ఉన్న మొక్కల్ని షిఫ్టింగ్, గ్రేడింగ్ చేయాలని వాచర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ బట్టు రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పంతకానీ రాజేందర్, మేట్స్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన



ర్యాలీ చేపడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**చిట్యాల:** మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణపై ఎంపీపీ దావు వినోద, జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపీడీఓ రామయ్య సోమవారం ప్రధాన రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మానవ తప్పిదాల కారణంగా భూమికి పెనుప్రమాదం పొంచి ఉందని కావున పర్యావరణ పరిరక్షణ కాపాడుకోవాల్సిన బాధత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మంజుల, సర్పంచ్ పూర్ణ చందర్‌రావు, ఎంపీటీసీ కట్కూరి పద్మనరేందర్, దబ్బెట అనిల్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఉమ, సదయ్య, మొగిలి, చందర్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాల..



ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న అనిల్

**కాటారం:** మండలంలోని గంగారాం, రేగలగూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీటీసీఎస్ అనిల్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రాల్లో కొనుగోళ్లలో వేగం పెంచి, రైతుల వివరాలను ఆన్‌లైన్ నమోదు చేసి రైతుల ఇబ్బందులు పడకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న సీతక్క, రమేష్

**మంగపేట:** ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండల కేంద్రలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం తహసీల్దార్ ఎంపెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 135 మందికి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సీతక్క, మంగపేట, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ తోట రమేష్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ఆడపిల్లలకు 18 ఏళ్లు దాటిన తరువాతనే వివాహం జరిపించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్ రావు, ఆర్ఐ కుమారస్వామి, ఎమ్మార్ఐ ఏసుపాదం, జూనియర్ అసిస్టెంట్ నందకిశోర్ పాల్గొన్నారు.

### రైతుల ఆందోళన

**కాటారం:** మండలంలోని విలాసాగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన సివిల్ సప్లయ్ అధికారులను, పీఏసీఎస్ సిబ్బందిని పలువురు రైతులు సోమవారం అడ్డుకోని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సీజన్‌కు సంబంధించిన ధాన్యం డబ్బులు ఇప్పటి వరకు చెల్లించలేదని వాపోయారు. డబ్బులు చెల్లింపుపై స్పష్టత వచ్చే వరకు కదిలేది లేదని రైతులు భీష్మించుక కుర్చున్నారు. అధికారులు సర్ది చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

# కేన్సర్ నివారణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న కలెక్టర్ కృష్ణ ఆదిత్య

**ఏటూరునాగారం:** కేన్సర్ నివారణకు కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రతిమ ఫౌండేషన్ ద్వారా మూడు రోజుల పాటు జరుగుతున్న ఉచిత క్యాన్సర్ పరీక్షలు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీఓ అంకిత్, జెడ్పీ చైర్మన్ జగదీష్, ఎమ్మెల్యే సీతక్క, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏఎస్పీ సంకీర్త్ అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిలో సోమవారం ప్రతిమ ఫౌండేషన్, ప్రతిమ కేన్సర్ ఇనిస్ట్యూషన్ వారి సహకారంతో మూడు రోజుల పాటు కేన్సర్, ఇతర వ్యాధుల ఉచిత స్క్రీనింగ్ మెగా వైద్య శిబిరాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేన్సర్‌ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించుకొని తగిన చికిత్స చేయించుకోవాలని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన ఇక్కడ వైద్యం, విద్య పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందులో భాగంగానే గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంతంలో ప్రతిమ ఆస్పత్రి వైద్య బృందంచే కేన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. 45 సంవత్సరాలు పైబడిన స్త్రీలు ప్రాథమిక స్థాయిలో కేన్సర్ నిర్ధారణ అయినట్లయితే వారికి ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రతిమ హాస్పిటల్ సంసిద్ధంగా ఉందన్నారు. మహిళలు, పురుషులు గొంతు, ఊపిరితిత్తులు కేన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా వ్యవసాయ సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, ఎంపీపీ విజయ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ వలియాబీ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, జెడ్పీ సీఈవో ప్రసూన రాణీ, డీపీఓ వెంకయ్య, సర్పంచ్ రామ్మూర్తి, సామాజిక వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మణ్, ప్రతిమ ఆస్పత్రి వైద్య బృందం డాక్టర్ ప్రతీక్, డాక్టర్ అవినాష్, డాక్టర్ సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

**సామాజిక ఆస్పత్రికి టేబుల్ అందజేత**

మండలం పరిధిలోని చిన్నబోయినపల్లి వాస్తవ్యులు దివంగత తుమ్మ కోమల, సాయిరెడ్డి జ్ఞాపకార్థం ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి డెలవరీ టేబుల్‌ను వారి కుమారుడు డాక్టర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి సోమవారం అందజేశారు. కలెక్టర్ కృష్ణ ఆదిత్య, జెడ్పీ చైర్మన్ జగదీష్, ఐటీడీఏ పీఓ అంకిత్, ఎమ్మెల్యే సీతక్క, ప్రతిమ ఆస్పత్రి చైర్మన్ ప్రతీక్ సమక్షంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ సురేష్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ టేబుల్‌ను ఇస్తున్నామన్నారు. పేద ప్రజల కోసం తనవంతు సాయం చేస్తుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లక్ష్మణ్‌బాబు, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్ పాల్గొన్నారు.

# ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**భూపాలపల్లి రూరల్:** గ్రామదేవతల చల్లని దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అటవీ గ్రామమైన దీక్షకుంటలో నిర్వహించిన శ్రీ భూలక్ష్మీ మహాలక్ష్మీ గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ మండల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, నాగారం సర్పంచ్ పిన్ రెడ్డి రాజిరెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు చేయూత



ఆర్థిక సాయం అందిస్తున్న డాక్టర్ మౌనిక



నగదు, సరుకులు అందజేస్తున్న సభ్యులు

సాక్షి స్పందన

**చిట్యాల:** మండలంలోని పాశిగడ్డతండా గ్రామానికి చెందిన భూక్య సురేష్, వసంత దంపతులు గత మూడేళ్ల క్రితం చనిపోవడంతో వారి నాలుగురు పిల్లలు అనాథలైనారు. రెండు రోజుల క్రితం ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో వారి ఇంటి పైకప్పు రేకులు గాలికి ఎగిరిపోవడంతో నిరాశ్రయులుగా మారారు. ఈ మేరకు 'అనాథలకు తోడెవ్వరు' అనే శీర్షికను 'సాక్షి' ఆదివారం ప్రచురించింది. దీంతో స్పందించిన ఒడితల పీహెచ్‌సీ డాక్టర్ మౌనిక సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ లావుడ్య రజిత హరిభూషన్ ఉన్నారు.

**అనాథ పిల్లలకు అండగా ఉంటాం**

మండలంలోని పాసిగడ్డతండా గ్రామానికి చెందిన అనాథ పిల్లలకు అండగా ఉంటామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతి తెలిపారు. వారి ఇబ్బందులను తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ స్పందించి ఖర్చుల నిమిత్తం రూ.5వేల నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ సాంబరాతి పోషన్న, సభ్యులు కొత్తపల్లి రాజు, రాజునాయక్, బోనాల మధు, మస్క శంకర్, చింతకింది రాజు, బొగ్గుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



సమ్మయ్యను పరామర్శిస్తున్న రాకేష్

**మల్హర్:** మండలంలోని నాచారం గ్రామానికి చెందిన సమ్మయ్యకు చెందిన గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం దగ్ధమైంది. దీంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్ ఇంటిని పరిశీలించి సమ్మయ్యను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అలాగే నాచారం గ్రామానికి చెందిన చిన్న మధునమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, తాజోద్దీన్, సర్పంచ్ కాసాని శ్రీశైలం, సుధాకర్, సమ్మయ్య, వాజిద్, సమ్మక్క, మహేందర్, చంద్రు, రవి, సతీష్, అఫ్సర్, భిక్షపతి పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై శ్రీధర్

**మొగుళ్లపల్లి:** విత్తన, ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీధర్, మండల వ్యవసాయాధికారి సురేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన విత్తన, ఎరువుల, పురుగు మందుల విక్రయదారులకు, డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానికి రశీదు ఇవ్వాలని సూచించారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు, ఎరువులు గాని పురుగుల మందులు అమ్మినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.నర్సింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ టి.బాపు రావు, అన్ని గ్రామాల డీలర్లు, ఏఈఓలు నాగరాజు, జ్యోత్స్న, ప్రవళిక, యోగిత పాల్గొన్నారు.

# భగీరథ ఎయిర్‌వాల్వ్‌ను ఢీకొట్టిన వాహనం



వృథాగా పోతున్న నీరు

**చిట్యాల:** మండలంలోని నవాబుపేట గ్రామ శివారు ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ ఎయిర్‌వాల్వ్‌ను సోమవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడిక్కడే విరిగిపోయింది. దీంతో గంటకు పైగా నీరు వృథాగా పోయింది. సంబంధిత అధికారులకు గ్రామస్తులు సమాచారం అందించగా సిబ్బంది వచ్చి మరమ్మతులు చేశారు. కాగా, గత కొద్ది రోజులుగా రోడ్డు వెంట రైతులు ధాన్యం పోయడం మూలంగా రోడ్డు వన్‌సైడ్‌తో వచ్చిపోయే వాహనాలకు ఇబ్బందిగా మారుతుంది. దీంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. అలాగే ఏర్‌వాల్‌కు సంబంధిత అధికారులు దాని చుట్టూ ఇనుప కంచే వెస్తే ఎయిర్‌వాల్వ్ ఏలాంటి ఇబ్బంది కలుగకుండా వృథాగా నీరు పోకుండా ఉంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# వైన్‌షాపులపై దాడి చేసిన వారిపై కేసు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ రంజిత్‌రావు

**మల్హర్:** వైన్ షాపులపై దాడులు చేసిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కాటారం సీఐ రంజిత్‌రావు తెలిపారు. సోమవారం కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలను వెల్లడించారు. సుమన్, ఏడుకొండలు, శ్రీహరి, దామోదరు అనే వ్యక్తులు ఆదివారం రాత్రి కాటారం మండలంలోని గంగారం ఎక్స్ రోడ్ సమీమంలోని ఓ వైన్స్ వద్దకు వెళ్లి 12 బీర్లు తీసుకున్నారు. వైన్స్ సిబ్బంది వారిని డబ్బులు అడగడంతో బీర్ బాటిల్స్ దాడులు చేసి, ఫర్నిచర్ ధ్వంసం చేసినట్లు తెలిపారు. అలాగే సదరు వ్యక్తులు మల్హర్ మండలంలోని కొయ్యూరు వైన్స్ వద్దకు వచ్చి మరో 12 బీర్లు తీసుకున్నారు. వైన్స్ సిబ్బంది డబ్బులు అడగడంతో సీల్ బీర్ బాటిల్స్‌తో దాడులు చేయగా ధనుజంయ్ అనే వ్యక్తికి బీర్ సీసా చాతికి గుచ్చుకోని తీవ్ర గాయాల పాలయ్యానట్లు తెలిపారు. ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తూ తిరుగుతున్నటువంటి సుమన్, ఏడుకొండలు, శ్రీహరి, దామోదర్‌లపై కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు వెల్లడించారు. సీఐ వెంట కొయ్యూరు ఎస్సై నరేష్, కాటారం ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ



**ఏటూరునాగారం:** ఏటూరునారం చెక్ పోస్టు నుంచి సామాజిక ఆస్పత్రి నుంచి జెడ్పీహైస్కూల్ వరకు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ జగదీష్ మండల కేంద్రానికి రావడంతో నాయకులు, కార్యకర్తలు వెళ్లి ఆయనతో మాట్లాడారు. మండలంలో నెలకొన్న సమస్యలను పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొని పరిష్కరించే విధంగా చూస్తామని జెడ్పీ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, గ్రంథాలయ చైర్మన్ గోవింద్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, సర్పంచ్ రామ్మూర్తి, నాయకులు మల్లారెడ్డి, భోజారావు, చంద్రబాబు, సలీం, నాగరాజు, రమేష్, శ్రీను, సప్పిడి రాంనర్సయ్య ఉన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్థంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి :
9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274